పాలకుర్తి
# వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 329 | వరంగల్ | శనివారం, 10 అక్టోబర్ 2026 | పేజీలు : 02

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.నాజీర్‌ను పరామర్శ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ నాజీర్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల, వైస్ చైర్మన్ మల్లారెడ్డి, మార్కెట్ కార్యదర్శి జున్ను భాస్కర్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు పరామర్శించారు. కొంతకాలం క్రితం బైక్ స్కిడ్ కావడంతో కిందపడిన మహమ్మద్ నాజీర్‌ను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బానోత్ రమేష్, అశోక్ రెడ్డి, వంగాల అశోక్ రాజు, వెంకన్న, చిన్న యాకయ్య, ఎల్లయ్య, విజయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి శ్రీసోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ.21,98,507



పాలకుర్తి వాణి, పాలకుర్తి : జనగాం జిల్లా పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 21,98,507 సమకూరినట్లు ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. 2026 మార్చి24 నుండి 2026 అక్టోబర్ 09 వరకు భక్తులు హుండీలో సమర్పించిన 200 రోజుల కానుకల ఆదాయాన్ని శుక్రవారం ఆలయం కళ్యాణ మండపంలో వల్మిడి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ ఈవో వెంకట్ రెడ్డి, పర్యవేక్ష ణలో హుండీ లెక్కించారు. మిశ్రమ బంగారం 5 గ్రాముల 580 మిల్లి గ్రాములు, మిశ్రమ వెండి 1 కేజీ 359.740 మిల్లి గ్రామం గ్రాములు, యూఎస్ డాలర్ 230, ఇంగ్లాండ్ 30 పౌండ్స్,, నేపాల్ రూపీ 150, వచ్చినట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో పర్యవేక్షకులుగా ఆలయ అర్చకులు, సిబ్బంది. శ్రీసోమేశ్వర,రాజరాజేశ్వరి సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.





# బతుకమ్మ వేడుకల్లో ఝాన్సీ రాజేందర్ రెడ్డి

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ ఆడి వేడుకల్లో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళా నాయకులతో కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు.





పాలకుర్తి వాణి
2
epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | శనివారం, 10 అక్టోబర్ 2026



# ముగిసిన బొడ్డెమ్మ వేడుకలు

**పాలకుర్తి వాణి , పెద్దవంగర:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బొడ్డెమ్మ పండుగ ప్రతి సంవత్సరం పెతరఅమావాస్యకు తొమ్మిది రోజుల ముందు ప్రారంభమై అమావాస్య రేపు అనగా ముగుస్తాయి. గౌరీదేవి రూపంగా పూజించే బొడ్డెమ్మను పెద్దవంగర మండల కేంద్రంలోని ముత్యాలమ్మ రజక వీధిలో ముత్యాలమ్మ దేవాలయం ఎదురుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పుట్టమన్నును తీసుకొచ్చి ఒక చెక్క పీటపై బొడ్డెమ్మను తయారుచేసి వివిధ రకాల పూలతో అలంకరించి తొమ్మిది రోజులపాటు యువతులు, మహిళలు భక్తిశ్రద్ధలతో బొడ్డెమ్మను పూజిస్తూ.. బొడ్డెమ్మ బొడ్డెమ్మ కోల్.. బిడ్డలేందారే కోల్.. బిడ్డ పేరు నీల గౌరీ.. నిత్య మల్లె చెట్టు.. అంటూ బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నిర్వహించిన బొడ్డెమ్మ పండుగ చివరి రోజు శుక్రవారంతో ముగిసింది. యువతులు, మహిళలు భక్తిశ్రద్ధలతో బొడ్డెమ్మను పూజిస్తూ పండుగను ఉత్సాహభరిత వాతావరణంలో సందడి చేశార. చివరి రోజు వివిధ రకాల పూలతో బొడ్డెమ్మను అలంకరణ చేసి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి కోలాటాలు ఆడుతూ సందడి చేశారు.



**పాలకుర్తి : శ్రీ వరసిద్ది ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బొడ్డెమ్మ వేడుకలు**

తొమ్మిది రోజులపాటు ఆడిన ఉత్సవం చివరి రోజు కోలాహలంగా పండుగ వాతావరణం నెలకొనగా మహిళల ఆటల పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ సుధీర్ మాజీ ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మల విజయ శ్రీనివాస్ , శ్రీరామ్ సంజయ్ ఏదినూరి లక్ష్మయ్య బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మహిళలతో కోలాటంలో పాల్గొనగా.. మహిళలంతా సాక్షాత్తు గౌరీదేవిగా భావించి ప్రత్యేకంగా పూజించిన అనంతరం సాంప్రదాయ బద్ధమైన ఏకరూప దుస్తులు ధరించి ఊరేగింపుగా గ్రామంలోని చెరువు వద్దకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మహిళలు కనకలక్ష్మీ, స్వప్న, జానకి, విజయ, కళమ్మ ,పద్మ , శాంత , ఎల్లమ్మ, రేణుక, వెంకటలక్ష్మి, యాదమ్మ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కిరాణా షాప్ లో అక్రమ బెల్లం, పట్టిక స్వాధీనం

**వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్**




**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల గ్రామానికి చెందిన బొమ్మెర బోయిన యాకయ్య కు చెందిన కిరాణం షాపును పాలకుర్తి ఎక్సైజ్ సిఐ బాలాజీ నాయక్, తన సిబ్బందితో అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న 160 కేజీల బెల్లం, 20 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు.అతనిని విచారించగా, అధిక లాభాల కోసం వరంగల్ నుండి బెల్లం, పటికను తెప్పించి, ఎక్కువ ధరకు అమ్ముతూ గుడుంబా తయారీకి సహకరిస్తున్నట్లు ఒప్పుకోవడం జరిగిందని అన్నారు.అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.ఈ సోదాలలో ఎస్.ఐ. శ్రీ అఖిల్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ వీరయ్య,కానిస్టేబుల్స్ నాగరాజు, సురేష్, కరుణాకర్, నాగమ్మ పాల్గొన్నారు.



# ప్రగతి విద్యానిలయంలో బతుకమ్మ వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోనీ ప్రగతి విద్యా నిలయంలో అంబరాన్ని అంటుకున్న ముందస్తు బతుకమ్మ సంబరాలు.పాఠశాల కరస్పాండెంట్ వీరమనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.



# సర్వే నంబర్ 54లో దేవుని మాన్యాన్ని గుర్తించాలి

**తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం**



**పాలకుర్తి వాణి, జాఫర్ ఘడ్ :** జాఫర్ ఘడ్ మండలం లోని షాపల్లి గ్రామంలో సర్వే నంబర్ 54 లో ఉన్న మొత్తం భూమిలో 4 ఎకరాల 1గుంట పొగ మిగిలిన 3ఎకరాల భూమిని హనుమాన్ దేవాలయ భూమిగా హద్దులు ఏర్పాటు చేయాలి అలాగే సర్వే నంబర్ 135 లో గల 2ఎకరాల 24 గుంటల ఈనాం భూమినీ గ్రామపంచాయతికి చెందే విధంగా గత రికార్డులను పరిశీలించి గ్రామానికి చెందేలా చర్యలు తీసుకోవాలని బిజెపి జాఫర్ ఘడ్ మండల కమిటి తరుపున తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో మన్ కి బాత్ మండల కన్వీనర్ షాపల్లి బిజెపి నాయకుడు ఏడేల్లి కార్తీక్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలకు అఖిల ఎంపిక



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రొడోత్సవాలకు పాలకుర్తి మండలంలోని చెన్నూర్ గ్రామానికి చెందిన మోలుగురి అఖిల ఎంపికైనట్లు అఖిల తెలిపారు. తన తండ్రి తోడ్పాటు తో ఆడపిల్ల అనే భావన లేకుండా క్రీడా స్పూర్తితో గత నెల 15 తేదీన జనగామ జిల్లాలో స్థాయి కబడ్డీ పోటిల్లో బాలికల విభాగం లో ప్రతిభ కనకనబర్చి ఈ నెల10.11 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటిల్లో పాల్గొంటున్నానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అఖిల రాష్ట స్థాయి పోటీలకు ఎంపిక కావడం తో గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు అఖిలను అభినందించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341